Registered No. HSE/49. [Price : Rs.3.00 Paise

A. P. LEGISLATURE LIBRARY
- 9 JUL 2020
VELAGAPUDI

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 11] AMARAVATI, TUESDAY, 16th JUNE 2020.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 16th June, 2020.

## L. A. BILL No. 11 of 2020.

**A BILL FURTHER TO AMEND THE ANPHRA PRADESH PROHIBITION ACT, 1995.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy-First year of the Republic of India as follows:-

Short title and commencement

1. (1) This .Act may be called the Andhra Pradesh Prohibition (Amendment) Act, 2020.

(2) It shall be deemed to have come into force on and from the 20th May, 2020.

Amendment of section 2.

2. In the Andhra Pradesh Prohibition Act, 1995, (hereinafter referred to as the Principal Act), in section 2,-

(i) after clause (1A), the following clause shall be inserted, namely,-

**(1 B). Boot Legging Offence"** means manufacturing, storing, transporting, importing, exporting, selling of illicitly distilled alcoholic liquor, intoxicating drug or other intoxicant, illegally or clandestinely without a valid license in contravention of the provisions of the A.P. Excise Act, 1968.

**Explanation:** For the purpose of this clause "Boot Legging Offence" shall also include knowingly or clandestinely supplying of any raw materials, vessels, receptacles or any substance which is though not expressly prohibited.

(ii) In clause (13),-

(iii) (a) after the words "a Collector", the words "an Executive Magistrate" shall be inserted; and

(iv) (b) after the expression "section 6" at the end, the words "and includes the Commissioner of Special Enforcement Bureau or any other officer employed / posted in Special Enforcement Bureau or invested with powers under the relevant provisions of this Act" shall be added.

(v) after clause (14), the following clause shall be inserted namely,-

**(14-A)** 'Special Enforcement Bureau' means the Department of Special Enforcement Bureau.

Insertion of section 7-B.

**3.** In the principal Act, after section 7-A, the following section shall be inserted, namely,-

"**7-B. Prohibition of Boot Legging Activities:** The manufacturing, transporting, setting, buying, importing, exporting or storing of any alcoholic liquor and supplying or transporting of any raw materials for the manufacture of alcoholic liquor illegally or clandestinely, otherwise than in accordance with the provisions of the A.P. Excise Act, 1968 is hereby prohibited".

Amendment of section 8.

**4.** In the principal Act, in section 8,

(i) in clause (b), in sub-clause(i), for the words "five years", the words "eight years" shall be substituted.

(ii) in clause (e), for the words "five years", the words "eight years" shall be substituted.

Insertion of sections 8-A, 8-B and 8-c.

**5.** In the principal Act, after section 8, the following sections shall be inserted, namely,-

"**8-A. Penalty for manufacture or storage of illicitly distilled alcoholic liquor :-** Whoever in contravention of Section 7-B of this Act indulges in the manufacture or storage of illicitly distilled alcoholic liquor shall be

punished with imprisonment for a term which shall not be less than three years but which may extend upto eight years and with fine which shall not be less than rupees two lakhs for the first offence and which shall not be less than rupees five lakhs for the second offence;

**8-B. Penalty for sale, export, import and transport of alcoholic liquor manufactured illegally and clandestinely** :- Whoever in contravention of Section7B of this Act indulges in sale, export, import or transport of illicitly distilled alcoholic liquor shall on conviction be liable for imprisonment for a term which shall not be less than one year but which may extend upto eight years and with fine which shall not be less than rupees two lakhs for the first offence and which shall not be less than rupees five lakhs for the second offence;

**Sec. 8-C : Penalty for Conspiracy** : When two or more persons agree -

(a) to commit any offence punishable under this Act, or

(b) to commit breach of condition(s) of licence, permit etc., each of such persons shall on conviction be liable for the punishment in the same manner as if he had abetted such offence."

**6.** In the principal Act, in section II-A, for the expression "sub- clause(i) or sub-clause (ii) or sub-clause(iii) of clause (b) or under clause (e) of section 8", the expression "sub-clause (i) or sub-clause (ii) of clause (b) or under clause (e) of Section 8, Section 8-A, Section 8-B or Section 8-C" shall be substituted. Amendment of section 11-A.

**7-** In the principal Act, in section 11-B, in sub-section (1),- Amendment of Section 11-B.

(i) after the words " prohibition and Excise Officer", the words, "or any officer of Special Enforcement Bureau" shall be inserted.

(ii) For the expression "clause (a) or sub-clause(i) of clause (b) or the proviso to sub-clause (ii) of clause (b) as it was in force, of section 8 or section 9", the expression "clause (a) of section 8 or section 9" shall be substituted.

(iii) in the second proviso, after the words "Commissioner of Prohibition and Excise" at the end, the words "and / or

Commissioner of Special Enforcement Bureau" shall be added.

Amendment of Section 13.

**8.** In the principal Act, in section 13,

(i) in sub sections (1) to (6), after the words "the Deputy Commissioner of Prohibition and Excise" wherever they occur, the words "and / or Deputy Commissioner of Special Enforcement Bureau and / or the Superintendent of Police or the Executive Magistrate" shall be inserted,

(ii) in sub-section (5), for the words "the Commissioner of Prohibition and Excise", the words "the District Magistrate or Commissioner of Prohibition and Excise and / or the Commissioner, Special Enforcement Bureau, as the case may be" shall be substituted.

Amendment of section 13-B.

**9.** In the Principal Act, in section 13-B, after the words "Prohibition and Excise Superintendent", the words "or the Assistant Commissioner, Special Enforcement Bureau" shall be inserted.

Amendment of section 13-C.

**10.** In the principal Act, in section 13-C,-

(i) for the words "the Deputy Commissioner of Prohibition and Excise", the words "Executive Magistrate or Deputy Commissioner of Prohibition and Excise and / or the Deputy Commissioner of Special Enforcement Bureau and / or the Superintendent of Police" shall be substituted.

(ii) for the words, "Commissioner of Prohibition and Excise", the words "the District Magistrate or Commissioner of Prohibition and Excise or the Commissioner, Special Enforcement Bureau, as the case may be" shall be substituted.

Amendment of section 14.

**11.** In the principal Act, in section 14, after the words "the Deputy Commissioner of Prohibition and Excise", the words "and / or the Deputy Commissioner of Special Enforcement Bureau and / or the Superintendent of Police or the Executive Magistrate" shall be inserted.

Amendment of section 17.

**12.** In the principal Act, in section 17,-

(i) for the words "or Magistrate", the words "or Executive Magistrate or Special Enforcement Bureau officer" shall be substituted.

(ii) for the expression "or section 8", the expression "section 7-B , section 8, section 8-A, section 8-B or section 8-C " shall be substituted.

13. In the principal Act, in section 18, Amendment of section 18.

(i) after the words "Whenever, a Collector,", the words "Executive Magistrate" shall be inserted.

(ii) after the words, "in charge of a police station", the words "or any Special Enforcement Bureau Officer not below the rank of Sub-Inspector" shall be inserted.

(iii) for the expression "or section 8", the expression, "section 7-B , section 8, section 8-A, section 8-B or section 8-C" shall be substituted.

14. In the principal Act, in section 19,- Amendment of section 19.

(i) for the words "any Prohibition Officer", the words "Executive Magistrate , any Prohibition Officer, any Special Enforcement Bureau Officer" shall be substituted.

(ii) For the expression "or section 8", the expression, "section 7-B , section 8, section 8-A, section 8-B or section 8-C" shall be substituted.

15. In the principal Act, in section 21, Amendment of section 21.

(i) after the words "Any Prohibition Officer", the words "any Executive Magistrate, any Special Enforcement Bureau Officer" shall be inserted.

(ii) in clause (a), for the expression "section 8 or section 9", the expression "section 7-B, section 8, section 8-A, section 8-B or section 8-C or Section 9" shall be substituted.

16. In the principal Act, in section 22, after the words "any Prohibition Officer", the words "any Executive Magistrate, any Special Enforcement Bureau Officer" shall be inserted. Amendment of section 22.

Amendment of section 24.

17. In the principal Act, in section 24,-

(i) in the marginal heading, after the words "Prohibition and Excise Officer", the words "Prohibition Officer or Special Enforcement Bureau Officer" shall be substituted.

(ii) in sub section (1), after the word "Sub-Inspector", the words "and / or any Special Enforcement Bureau Officer not below the rank of Sub-Inspector" shall be inserted.

(iii) in sub-section (2), after the words "Prohibition and Excise Officer", the words "and / or Special Enforcement Bureau Officer" shall be inserted.

Amendment of section 28.

18 In the principal Act, in section 28, for the words "or Police Officer", the words "any Executive Magistrate or Police or Special Enforcement Bureau Officer" shall be substituted.

Amendment of section 29.

19. In the principal Act, in section 29,-

(i) for the words "Police or any Prohibition Officer", the words "Executive Magistrate or Police, Prohibition or Special Enforcement Bureau Officer" shall be substituted.

(ii) after the words " to a Prohibition Officer", the words " to an Executive Magistrate or to a Special Enforcement Bureau Officer" shall be inserted.

## STATEMENT OF OBJECTS AND REASONS

The Government of Andhra Pradesh is committed itself to reducing alcohol consumption in the state with a view to improve the standards of living of its people. A number of proactive steps have been taken in this direction to ensure its commitment towards the cause of reduction in alcohol consumption and moving towards better life. Notable among them are reduction in the number of retail liquor shops by 33%, removal of private persons from retail liquor trade (shops), dispensing with Permit Rooms, limiting the maximum possession of liquor and beer to (3) bottles of any size, reduction in business hours, increasing the retail price of liquor and beer, enhancement of punishments, constitution of Madya Vimochana Prachara Committee to create awareness among public on the evils of consumption of liquor / intoxicants, etc.

In furtherance of the Government's policy, a new Department called Special Enforcement Bureau has been created as a specialized and dedicated Department to curb all kinds of illegal activities relating to liquor and sand vide G.O.Ms.No.41, General Administration (Cabinet-II) Department dt.09.05.2020. The posts of the existing Prohibition and Excise Department have been distributed between Special Enforcement Bureau and Prohibition and Excise Department in the ratio of 70:30 and the functions have also been divided. All the (208) Prohibition and Excise Stations, check posts, mobile patrol parties and task forces have been kept at the disposal of the Special Enforcement Bureau. It is also ordered vide G.O.Ms.No.158, Revenue (Excise-II) Department dt.20.05.2020 that the Prohibition & Excise Officers working in Special Enforcement Bureau shall continue to exercise the powers of enforcement under the A.P. Prohibition Act, 1995.

At present, the powers of enforcement under relevant sections of the A.P. Prohibition Act, 1995 are concurrently exercised by the Departments of Prohibition and Excise and Police. Since the Special Enforcement Bureau is created with the objective of curbing offences relating to liquor, among other things, in furtherance of the cause of reduction in consumption of liquor, there is an imperative need to amend the provisions of A.P. Prohibition Act, 1995 empowering the Special Enforcement Bureau.

Further, there is a felt need to enhance the penalties to deter the anti-social elements from indulging in manufacture of illicit / spurious liquor, cross border smuggling of liquor, etc., taking advantage of the situation arising out of reduction in number of shops, increase in the prices of liquor and beer etc. Besides, there is an imperative need to include provisions duly prescribing penalties for criminal conspiracy and indulging in boot legging activities.

In order to achieve the aforesaid objects, the Government have decided to make suitable amendments to the Andhra Pradesh Prohibition Act, 1995.

This Bill seeks to give effect to the above decisions.

K. NARAYANA SWAMY,
DEPUTY CHIEF MINISTER
(EXCISE & COMMERCIAL TAXES).

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clause 1(2) of the Bill authorizes the Government to issue notification in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act.

As such the notification issued, which is intended to cover matters mostly of procedural in nature is to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**K. NARAYANA SWAMY,**
DEPUTY CHIEF MINISTER
(EXCISE & COMMERCIAL TAXES).

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Prohibition ( Amendment) Bill, 2020, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

K. NARAYANA SWAMY,
DEPUTY CHIEF MINISTER
(EXCISE & COMMERCIAL TAXES).

P. BALAKRISHNAMACHARYULU,
Secretary to State Legislature.

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు
# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2020, జూన్ 16వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2020లోని 11వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ మద్యనిషేధ చట్టము, 1995ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై ఒకటవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ మద్యనిషేధ (సవరణ) చట్టము, 2020 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, 2020 మే, 20వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

2వ పరిచ్ఛేదమునకు సవరణ.

2. (ఇందు ఇటు పిమ్మట ప్రధాన చట్టమని పేర్కొనబడు) ఆంధ్రప్రదేశ్ మద్యనిషేధ చట్టము, 1995 యొక్క 2వ పరిచ్ఛేదములో,-

(i) ఖండము (1ఏ) తరువాత, ఈ క్రింది ఖండమును చొప్పించవలెను, అదేదనగా,-

(1-బీ) "సారాయి దొంగ వ్యాపార అపరాధము" అనగా ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ చట్టము, 1968 యొక్క నిబంధనలను ఉల్లంఘిస్తూ శాసన విహితమైన లైసెన్సు లేకుండా అక్రమంగా లేదా రహస్యంగా అక్రమ సారాయి లేదా మత్తుమందు లేదా ఇతర మత్తు పదార్థాల తయారీ, నిల్వ చేయుట, రవాణాచేయుట, దిగుమతి, ఎగుమతి, విక్రయము, అని అర్థము.

విశదీకరణ: ఈ ఖండము యొక్క ప్రయోజనము నిమిత్తము "సారాయి దొంగ వ్యాపార అపరాధము" అను పదబంధములో, తీసియుండియు లేదా రహస్యంగా, ఏవేని ముడిపదార్థములు, జలయానములు, పాత్రలు లేదా అభివ్యక్తముగా నిషేధించబడని ఏదేని పదార్థము కూడా చేరివుండును.

(ii) ఖండము (13)లో,-

(iii) (ఎ) "కలెక్టరు" అను పదముల తరువాత "కార్యనిర్వాహక మేజిస్ట్రేటు" అను పదములను చొప్పించవలెను; మరియు

(iv) (బి) "6వ పరిచ్ఛేదము" అను పదబంధము తరువాత చివర "మరియు ప్రత్యేక అమలు బ్యూరో కమీషనరు చేరివుండును లేదా ప్రత్యేక అమలు బ్యూరోలో నియమించబడిన/పదవిని సమకూర్చబడిన ఎవరేని ఇతర అధికారి లేదా ఈ చట్టపు సంబంధిత నిబంధనల క్రింద అధికారములు కలుగజేసిన ఎవరేని ఇతర అధికారి" అను పదములను చేర్చవలెను.

(v) ఖండము (14) తరువాత, ఈ క్రింది ఖండమును చొప్పించవలెను, అదేదనగా,-

(14-ఏ) "ప్రత్యేక అమలు బ్యూరో" అనగా ప్రత్యేక అమలు బ్యూరో శాఖ అని అర్థము.

7-బీ అను క్రొత్త పరిచ్ఛేదమును చొప్పించుట.

3. ప్రధాన చట్టము యొక్క 7-ఏ పరిచ్ఛేదము తరువాత, ఈ క్రింది పరిచ్ఛేదమును చొప్పించవలెను, అదేదనగా,-

"7-బీ. సారాయి దొంగ వ్యాపార కార్యకలాపాలపై నిషేధము, ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ చట్టము, 1968 యొక్క నిబంధనలను అనుసరించి కాకుండా ఏదేని మద్యము తయారీ, రవాణా, విక్రయము, కొనుగోలు, దిగుమతి, ఎగుమతి లేదా నిల్వచేయుట మరియు మద్యాన్ని అక్రమంగా లేదా రహస్యంగా తయారు చేయుటకు ఏదేని ముడి పదార్థముల సరఫరా లేదా రవాణాపై నిషేధము.".

8వ పరిచ్ఛేదమునకు సవరణ.

4. ప్రధాన చట్టము యొక్క 8వ పరిచ్ఛేదములోని,-

(i) ఖండము (బి) యొక్క ఉప-ఖండము (i)లోని "ఐదు సంవత్సరములు" అను పదములకు బదులు "ఎనిమిది సంవత్సరములు" అను పదములను ఉంచవలెను.

(ii) ఖండము (ఇ)లోని "ఐదు సంవత్సరములు" అను పదములకు బదులుగా"ఎనిమిది సంవత్సరములు" అను పదములను ఉంచవలెను.

8-ఏ, 8-బీ మరియు 8-సీ పరిచ్ఛేదములను చొప్పించుట.

5. ప్రధాన చట్టము యొక్క 8వ పరిచ్ఛేదము తరువాత, ఈ క్రింది పరిచ్ఛేదములను చొప్పించవలెను, అవేవనగా:-

"8-ఏ. అక్రమ మద్యము తయారీ చేసినందుకు లేదా నిల్వచేసినందుకు పెనాల్టీ:- ఈ చట్టపు 7-బీ పరిచ్ఛేదమును ఉల్లంఘిస్తూ అక్రమ మద్యము తయారీ లేదా నిల్వ చేయుటలో నిమగ్నమైన వారెవరైనను, మూడు సంవత్సరములకు తక్కువకాని అయితే ఎనిమిది సంవత్సరముల వరకు విస్తరించగల కారావాసముతో మరియు మొదటి అపరాధమునకు రెండు లక్షల రూపాయలకు తక్కువగాని, అయితే రెండవ అపరాధమునకు ఐదు లక్షల రూపాయలకు తక్కువగాని జరిమానాతో శిక్షించబడదగి ఉండవలెను;

8-బీ. అక్రమంగా లేదా రహస్యంగా తయారుచేసిన మద్యమును విక్రయము, ఎగుమతి, దిగుమతి మరియు రవాణా చేసినందుకు పెనాల్టీ:-ఈ చట్టపు 7-బీ పరిచ్ఛేదమును ఉల్లంఘిస్తూ అక్రమ మద్యము విక్రయము, ఎగుమతి, దిగుమతి లేదా రవాణాలో నిమగ్నమైన వారెవరైనను ఒక సంవత్సరమునకు తక్కువగాని, అయితే ఎనిమిది సంవత్సరముల వరకు విస్తరించగల కారావాసముతో మరియు మొదటి అపరాధమునకు రెండు లక్షల రూపాయలకు తక్కువగాని మరియు రెండవ అపరాధమునకు ఐదు లక్షల రూపాయలకు తక్కువగాని జరిమానాతో శిక్షింపబడదగి ఉండవలెను;

8-సీ. కుట్ర చేసినందుకు పెనాల్టీ:- ఇద్దరు లేదా అంతకంటె ఎక్కువ మంది,-

(ఎ) ఈ చట్టము క్రింద శిక్షించదగు ఏదేని అపరాధమును చేయుటకు; లేదా

(బి) లైసెన్సు, పర్మిటు మొదలైన వాటి షరతు(లు) ఉల్లంఘించినందుకు,

- అట్టి వ్యక్తులలో ప్రతి ఒక్కరు దోషస్థాపన జరిగిన మీదట, అట్టి అపరాధమునకు అతను పురికొల్పినఎట్లో అట్లే శిక్షకు పాత్రుడు కావలెను."

6. ప్రధాన చట్టముయొక్క 11-ఏ పరిచ్ఛేదములోని, "ఖండము (బి) యొక్క ఉప-ఖండము (i) లేదా ఉప-ఖండము (ii) లేదా ఉప-ఖండము (iii), లేదా 8వ పరిచ్ఛేదపు ఖండము (ఇ) క్రింద" అను పదబంధమునకు బదులుగా "ఖండము (బి) యొక్క ఉప-ఖండము (i) లేదా ఉప-ఖండము (ii) లేదా 8వ పరిచ్ఛేదపు ఖండము (ఇ) క్రింద, 8-ఏ పరిచ్ఛేదము, 8-బీ పరిచ్ఛేదము లేదా 8-సీ" అను పదబంధమును ఉంచవలెను. 11-ఏ పరిచ్ఛేదమునకు సవరణ.

7. ప్రధాన చట్టము యొక్క 11-బీ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లో,- 11-బీ పరిచ్ఛేదమునకు సవరణ.

(i) "మద్యనిషేధ మరియు అబ్కారీ అధికారి" అను పదముల తరువాత "లేదా ప్రత్యేక అమలు బ్యూరో యొక్క ఎవరేని అధికారి" అను పదములను చొప్పించవలెను.

(ii) "8వ పరిచ్ఛేదపు ఖండము (ఎ) లేదా ఖండము (బి) యొక్క ఉప-ఖండము (i) లేదా అమలులో ఉన్నట్లుగా ఖండము (బి) యొక్క ఉప-ఖండము (ii) యొక్క వినాయింపు లేదా 9వ పరిచ్ఛేదము" అను పదబంధమునకు బదులుగా "8వ పరిచ్ఛేదపు ఖండము (ఎ) లేదా 9వ పరిచ్ఛేదము" అను పదములను ఉంచవలెను.

(iii) రెండవ వినాయింపులోని "మద్యనిషేధ మరియు అబ్కారీ కమీషనరు" అను పదముల తరువాత, చివర "మరియు/లేదా ప్రత్యేక అమలు బ్యూరో యొక్క కమీషనరు" అను పదములను చేర్చవలెను.

8. ప్రధాన చట్టము యొక్క 13వ పరిచ్ఛేదములో,- 13వ పరిచ్ఛేదమునకు సవరణ.

(i) "ఉప-పరిచ్ఛేదములు (1) నుండి (6) వరకు గల వాటిలో "మద్యనిషేధ మరియు అబ్కారీ డిప్యూటీ కమీషనరు" అను పదముల తరువాత అవి ఎక్కడ వచ్చినను "మరియు/లేదా ప్రత్యేక అమలు బ్యూరో యొక్క డిప్యూటీ కమీషనరు మరియు/లేదా పోలీసు సూపరింటెండెంటు లేదా కార్యనిర్వాహక మేజిస్ట్రేటు" అను పదములను చొప్పించవలెను.

(ii) ఉప-పరిచ్ఛేదము (5)లోని "మద్యనిషేధ మరియు అబ్కారీ కమీషనరు" అను పదములకు బదులుగా "జిల్లా మేజిస్ట్రేటు లేదా మద్యనిషేధ మరియు అబ్కారీ కమీషనరు మరియు/లేదా సందర్భానుసారము ప్రత్యేక అమలు బ్యూరో కమీషనరు" అను పదములను ఉంచవలెను.

9. ప్రధాన చట్టము యొక్క 13-బీ పరిచ్ఛేదములోని "మద్యనిషేధ మరియు అబ్కారీ సూపరింటెండెంటు" అను పదముల తరువాత "ప్రత్యేక అమలు బ్యూరో సహాయ కమీషనరు" అను పదములను చొప్పించవలెను. 13-బీ పరిచ్ఛేదమునకు సవరణ.

10. ప్రధాన చట్టము యొక్క, 13-సీ పరిచ్ఛేదములో,- 13-సీ పరిచ్ఛేదమునకు సవరణ.

(i) "మద్యనిషేధ మరియు అబ్కారీ డిప్యూటీ కమీషనరు" అను పదములకు బదులుగా "కార్యనిర్వాహక మేజిస్ట్రేటు లేదా మద్యనిషేధ మరియు అబ్కారీ డిప్యూటీ కమీషనరు మరియు/లేదా ప్రత్యేక అమలు బ్యూరో డిప్యూటీ కమీషనరు మరియు/లేదా పోలీసు సూపరింటెండెంటు" అను పదములను ఉంచవలెను.

(ii) "మద్యనిషేధ మరియు అబ్కారీ కమీషనరు" అను పదములకు బదులు "జిల్లా మేజిస్ట్రేటు లేదా మద్యనిషేధ మరియు అబ్కారీ కమీషనరు లేదా సందర్భానుసారము ప్రత్యేక అమలు బ్యూరో కమీషనరు" అను పదములను ఉంచవలెను.

14వ పరిచ్ఛేదమునకు సవరణ.

11. ప్రధాన చట్టము యొక్క 14వ పరిచ్ఛేదములోని "మద్యనిషేధ మరియు అబ్కారీ డిప్యూటీ కమీషనరు" అను పదముల తరువాత "మరియు/లేదా ప్రత్యేక అమలు బ్యూరో డిప్యూటీ కమీషనరు మరియు/లేదా పోలీసు సూపరింటెండెంటు లేదా కార్యనిర్వాహక మేజిస్ట్రేటు" అను పదములను చొప్పించవలెను.

17వ పరిచ్ఛేదమునకు సవరణ.

12. ప్రధాన చట్టము యొక్క 17వ పరిచ్ఛేదములో,-

(i) "లేదా మేజిస్ట్రేటు" అను పదముల తరువాత "లేదా కార్యనిర్వాహక మేజిస్ట్రేటు లేదా ప్రత్యేక అమలు బ్యూరో అధికారి" అను పదములను ఉంచవలెను.

(ii) "లేదా 8వ పరిచ్ఛేదము" అను పదబంధమునకు బదులుగా "7-బీ పరిచ్ఛేదము, 8వ పరిచ్ఛేదము, 8-ఏ పరిచ్ఛేదము, 8-బీ పరిచ్ఛేదము లేదా 8-సీ పరిచ్ఛేదము" అను పదబంధమును ఉంచవలెను.

18వ పరిచ్ఛేదమునకు సవరణ.

13. ప్రధాన చట్టము యొక్క 18వ పరిచ్ఛేదములో,-

(i) "ఎప్పుడైనను కలెక్టరు" అను పదముల తరువాత "కార్యనిర్వాహక మేజిస్ట్రేటు" అను పదములను చొప్పించవలెను.

(ii) "పోలీసు స్టేషన్ ఇన్‌ఛార్జి" అను పదముల తరువాత "లేదా సబ్-ఇన్‌స్పెక్టరు హోదాకు తక్కువకాని ఎవరేని ప్రత్యేక అమలు బ్యూరో అధికారి" అను పదములను చొప్పించవలెను.

(iii) "లేదా 8వ పరిచ్ఛేదము" అను పదబంధమునకు బదులుగా "7-బీ పరిచ్ఛేదము, 8వ పరిచ్ఛేదము, 8-ఏ పరిచ్ఛేదము, 8-బీ పరిచ్ఛేదము లేదా 8-సీ పరిచ్ఛేదము" అను పదబంధమును ఉంచవలెను.

19వ పరిచ్ఛేదమునకు సవరణ.

14. ప్రధాన చట్టము యొక్క 19వ పరిచ్ఛేదములో,-

(i) "ఎవరేని మద్యనిషేధ అధికారి" అను పదములకు బదులు "కార్యనిర్వాహక మేజిస్ట్రేటు, ఎవరేని మద్యనిషేధ అధికారి, ఎవరేని ప్రత్యేక అమలు బ్యూరో అధికారి" అను పదములను ఉంచవలెను.

(ii) "లేదా 8వ పరిచ్ఛేదము" అను పదబంధమునకు బదులుగా "7-బీ పరిచ్ఛేదము, 8వ పరిచ్ఛేదము, 8-ఏ పరిచ్ఛేదము, 8-బీ పరిచ్ఛేదము లేదా 8-సీ పరిచ్ఛేదము" అను పదబంధమును ఉంచవలెను.

21వ పరిచ్ఛేదమునకు సవరణ.

15. ప్రధాన చట్టము యొక్క 21వ పరిచ్ఛేదములో,-

(i) "ఎవరేని మద్యనిషేధ అధికారి" అను పదముల తరువాత "ఎవరేని కార్యనిర్వాహక మేజిస్ట్రేటు, ఎవరేని అమలు బ్యూరో అధికారి" అను పదములను చొప్పించవలెను.

(ii) ఖండము (ఎ)లోని "8వ పరిచ్ఛేదము లేదా 9వ పరిచ్ఛేదము" అను పదబంధమునకు బదులుగా "7-బీ పరిచ్ఛేదము, 8వ పరిచ్ఛేదము, 8-ఏ పరిచ్ఛేదము, 8-బీ పరిచ్ఛేదము లేదా 8-సీ పరిచ్ఛేదము లేదా 9వ పరిచ్ఛేదము" అను పదబంధమును ఉంచవలెను.

16. ప్రధాన చట్టము యొక్క 22వ పరిచ్ఛేదములోని "ఎవరేని మద్యనిషేధ అధికారి" అను పదముల తరువాత "ఎవరేని కార్యనిర్వాహక మేజిస్ట్రేటు, ఎవరేని ప్రత్యేక అమలు బ్యూరో అధికారి" అను పదములను చొప్పించవలెను. 22వ పరిచ్ఛేదమునకు సవరణ.

17. ప్రధాన చట్టము యొక్క 24వ పరిచ్ఛేదములో,- 24వ పరిచ్ఛేదమునకు సవరణ.

(i) మార్జినలు శీర్షికలోని "మద్యనిషేధ మరియు ఆబ్కారీ అధికారి" అను పదముల తరువాత "మద్యనిషేధ అధికారి లేదా ప్రత్యేక అమలు బ్యూరో అధికారి" అను పదములను ఉంచవలెను.

(ii) ఉప-పరిచ్ఛేదము (1)లోని "సబ్-ఇన్‌స్పెక్టరు" అను పదము తరువాత "మరియు/ లేదా సబ్-ఇన్‌స్పెక్టరు హోదాకు తక్కువగాని ఎవరేని ప్రత్యేక అమలు బ్యూరో అధికారి" అను పదములను చొప్పించవలెను.

(iii) ఉప-పరిచ్ఛేదము (2)లోని "మద్యనిషేధ మరియు ఆబ్కారీ అధికారి" అను పదముల తరువాత "మరియు/లేదా ప్రత్యేక అమలు బ్యూరో అధికారి" అను పదములను చొప్పించవలెను.

18. ప్రధాన చట్టము యొక్క 28వ పరిచ్ఛేదములోని "లేదా పోలీసు అధికారి" అను పదములకు బదులుగా "ఎవరేని కార్యనిర్వాహక మేజిస్ట్రేటు లేదా పోలీసు లేదా ప్రత్యేక అమలు బ్యూరో అధికారి" అను పదములను ఉంచవలెను. 28వ పరిచ్ఛేదమునకు సవరణ.

19. ప్రధాన చట్టము యొక్క 29వ పరిచ్ఛేదములో,- 29వ పరిచ్ఛేదమునకు సవరణ.

(i) "పోలీసు లేదా ఎవరేని మద్యనిషేధ అధికారి" అను పదములకు బదులుగా "కార్యనిర్వాహక మేజిస్ట్రేటు లేదా పోలీసు, మద్యనిషేధ లేదా ప్రత్యేక అమలు బ్యూరో అధికారి" అను పదములను ఉంచవలెను.

(ii) "మద్యనిషేధ అధికారికి" అను పదముల తరువాత "కార్యనిర్వాహక మేజిస్ట్రేటుకు లేదా ప్రత్యేక అమలు బ్యూరో అధికారికి" అను పదములను చొప్పించవలెను.

## ఉద్దేశాలు -కారణాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము తన ప్రజల జీవన ప్రమాణములను మెరుగుపరచే దృష్ట్యా, రాష్ట్రములో మద్యం వినియోగాన్ని తగ్గించేందుకు కృతనిశ్చయముతో ఉన్నది. మద్యం వినియోగాన్ని తగ్గించేందుకైన దృఢ నిశ్చయాన్ని మరింత సమర్థవంతంగా అమలు జరిపేందుకు గాను ఈ దిశలో అనేక ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగింది. వాటిలో ముఖ్యమైనవి మద్యం రిటైలు షాపుల సంఖ్య 33 శాతానికి తగ్గించడం, మద్యం రిటైలు వర్తకం నుండి ప్రైవేటు వ్యక్తుల తొలగింపు, అనుమతి గదులకు స్వస్తి పలకడం, ఏ పరిమాణంలోనైనను మద్యం మరియు బీరు సీసాల సంఖ్య (3)కి గరిష్టంగా కుదించడం, వ్యాపార గంటల తగ్గింపు, మద్యం మరియు బీరు రిటైలు ధరను గణనీయంగా పెంచడం, శిక్షలు అధికం చేయడం, మద్యం/మత్తు పదార్థాలు మొదలైన వాటి వినియోగం వలన సంభవించే దుష్పరిణామాల పట్ల ప్రజలలో జాగృతిని కలిగించేందుకు మద్య విమోచన ప్రచార కమిటీని ఏర్పాటు చేయడం వంటివి చేరి ఉన్నాయి.

మద్యం మరియు ఇసుకకు సంబంధించిన అన్నిరకాల అక్రమ కార్యకలాపాలను అరికట్టే ప్రభుత్వ విధాన నిర్ణయాన్ని మరింత ముందుకు తీసుకువెళ్ళేందుకుగాను 09-05-2020వ తేదీగల సాధారణ పరిపాలన (క్యాబినెట్-II) శాఖ జి.ఓ.ఎంఎస్.నెం.41 ద్వారా ప్రత్యేక అమలు బ్యూరో అని పిలువబడే ఒక క్రొత్త శాఖను సృష్టించడం జరిగింది. మద్యనిషేధ మరియు ఆబ్కారీ శాఖలో ప్రస్తుతం ఉన్న పోస్టులను ప్రత్యేక అమలు బ్యూరో మరియు మద్యనిషేధ మరియు ఆబ్కారీ శాఖల మధ్య 70:30 నిష్పత్తిలో పంపిణీచేసి మరియు విధులను కూడా విభజించడమైనది. మొత్తం (208) మద్యనిషేధ మరియు ఆబ్కారీ స్టేషన్లు, చెక్‌పోస్టులు, సంచార గస్తీ బృందాలు మరియు టాస్క్‌ఫోర్సులను ప్రత్యేక అమలు బ్యూరో పరిధిక్రింద ఉంచడం జరిగింది. ప్రత్యేక అమలు బ్యూరో పనిచేస్తున్న మద్యనిషేధ మరియు ఆబ్కారీ శాఖ అధికారులు ఆంధ్రప్రదేశ్ మద్యనిషేధ చట్టము, 1995 క్రింద అమలు అధికారాలను వినియోగించటం కొనసాగిస్తారని 20-05-2020 తేదీగల రెవిన్యూ (ఆబ్కారీ-II) శాఖ జి.ఓ.ఎంఎస్.నెం.158 ద్వారా కూడా ఉత్తరువు జారీచేయడం జరిగింది.

ప్రస్తుతానికి ఆంధ్రప్రదేశ్ మద్యనిషేధ చట్టము, 1995లోని సంబంధిత అమలు అధికారములను ఏకకాలములో మద్యనిషేధ మరియు ఆబ్కారీ శాఖలు మరియు పోలీసు శాఖలు వినియోగిస్తున్నాయి. ఇతర విషయములతో పాటు మద్యమునకు సంబంధించిన అపరాధములను తగ్గించే లక్ష్యంతో ప్రత్యేక అమలు బ్యూరో సృష్టించబడినందున, మద్యం వినియోగాన్ని మరింత తగ్గించేందుకుగాను ప్రత్యేక అమలు బ్యూరోను మరింత సమర్థవంతము గావించేందుకు ఆంధ్రప్రదేశ్ మద్యనిషేధ చట్టము, 1995 యొక్క నిబంధనలను సవరించుట అనివార్యమయింది.

అంతేకాక, మద్యము షాపుల తగ్గింపు, మద్యము మరియు బీరు మొదలైన వాటి ధరలు పెరగడం వంటి పరిస్థితులను ఆసరాగా తీసుకొని సరిహద్దు ప్రాంతాలలో అక్రమ/నకిలీ మద్యము తయారీలో సంఘ విద్రోహశక్తులు పాల్గొనకుండా కట్టుదిట్టంగా నిరోధించేందుకు పెనాల్టీలను పెంచవలసిన అవసరమున్నదని భావించడమైనది. దానికి తోడుగా నేరపూరిత కుట్రలకు మరియు అక్రమ సారాయి వ్యాపారానికి పాల్పడినవారిపై చర్యలను తీసుకోవడానికి తగురీతిలో నిబంధనలను చేర్చడం అనివార్యమైంది.

పైన పేర్కొనబడిన లక్ష్యసాధనకు ఆంధ్రప్రదేశ్ మద్యనిషేధ చట్టము, 1995కి తగిన సవరణలు చేయుటకు ప్రభుత్వము నిర్ణయించింది.

ఈ బిల్లు, పై నిర్ణయములను అమలుపరచుటకు ఉద్దేశిస్తున్నది.

కళత్తూరు నారాయణస్వామి
ఉప ముఖ్యమంత్రి
వాణిజ్య పన్నులు మరియు ఆబ్కారీ

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండము 1(2) వాటిలో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచన జారీచేయుటకు మరియు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నది.

ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచన చాలావరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినవే. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినవి.

కళత్తూరు నారాయణస్వామి
ఉప ముఖ్యమంత్రి
వాణిజ్య పన్నులు మరియు అబ్కారీ

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ మద్యనిషేధ (సవరణ) బిల్లు, 2020ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

కళత్తూరు నారాయణస్వామి
ఉప ముఖ్యమంత్రి
వాణిజ్య పన్నులు మరియు ఆబ్కారీ

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.